# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 17-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారత్ – కెనడా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేలా ఇరుదేశాలు కృషి చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.**
2. **రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు.**
3. **తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.**
4. **జీవన విధానంలో యోగాను భాగం చేసేలా యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.**
5. **తెలంగాణ వ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష–టెట్ ఈ రోజు నుంచి ప్రారంభం కానుంది.**

==========================

భారత్ – కెనడా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేలా ఇరుదేశాలు కృషి చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడా పర్యటనలో భాగంగా కనాసి కిస్‌లో జరిగిన జీ–7 శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీతో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ప్రధామంత్రి ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యాన్ని, పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడానికి రెండు దేశాలు కలిసి పని చేయాలని ఆకాంక్షించారు.

వాయిస్ .. 31 సెకన్లు

--------------------------

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ప్రణాళిక శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, వనరుల సమీకరణలో కొత్త మార్గాలను అన్వేషించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళిక శాఖ పనిచేయాలని సూచించారు. 2028–29 నాటికి 15శాతం ఆర్థిక వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

--------------------------

దేశవ్యాప్తంగా ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను విడుదల చేశారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" ఇతివృత్తంతో జరుపుకుంటున్నామని తెలిపారు. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం గర్వకారణమని పేర్కొన్నారు.

---------------------------

జీవన విధానంలో యోగాను భాగం చేసేలా యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, బి.సి.జనార్ధన్ రెడ్డిలతో కలసి యోగా కార్యక్రమ నిర్వహణపై నిన్న అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోంశాఖ మాట్లాడుతూ ,

వాయిస్ ..29 సెకన్లు

---------------------------

తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భూపాలపల్లి జిల్లాలో పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 3 నెలలలో 21 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశామని ఉప ముఖ్యమంత్రి పేర్కొంటూ...

వాయిస్ ..30 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 2 వేల 787 కోట్ల రూపాయలతో నిర్మించే రెండు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వివరాలను వెల్లడించారు. వీటిలో 13 వందల 29 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలు, 14 వందల 58 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఏకీకృత సచివాలయ నిర్మాణాలు ఉన్నాయని, ఈ ప్రాజెక్టులను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ విభాగం –సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయం ఉత్తర్వుల్లో పేర్కొంది.

---------------------------

తెలంగాణ వ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష–టెట్ ఈ రోజు నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 30వ తేదీ వరకు 16 విడతల్లో పరీక్షలు జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ ఛైర్మన్ నవీన్ నికోలస్ తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని 15 జిల్లాల్లో 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కాగా ఉపాధ్యాయ అర్హత పరీక్షకు మొత్తం లక్షా 83 వేల 653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లాలోని కొల్లేరు సరస్సు అధ్యయనం కోసం నియమించిన కేంద్ర సాధికారత కమిటీ–సీఈసీ బృందం కొల్లేరు పరిసర గ్రామాల్లో పర్యటిస్తోంది. కొల్లేరు పర్యావరణ పరిరక్షణ ప్రజల జీవన స్థితిగతులపై క్షేత్ర స్థాయిలో పర్యటించి అధ్యయనం చేస్తుంది. కేంద్ర బృందం ఈరోజు నిడమర్రులో కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యం ప్రాంతాలను పరిశీలించనుంది. కాగా నిన్న కలకుర్రు, మణుగులూరు, ఆటపాక, కొల్లేటికోట గ్రామాలను సందర్శించి రైతులు, స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి అభిప్రాయాలను స్వీకరించింది. అనంతరం సీఈసీ సభ్యులు చంద్రశేఖర గోయల్ మాట్లాడుతూ,

వాయిస్ ..27 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 123వ సంచిక ఈనెల 29వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. "మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 27వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితిపై అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...23 సెకన్లు

మరోవైపు... తెలంగాణాలో మూడురోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

======================